నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 15 మే 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# పెరిగిన మహిళా ఓటింగ్

# ఎటువైపు?



ఈసారి ఎన్నికల్లో యువత, మహిళా ఓటింగ్ పెరిగిందని రాజకీయ పార్టీల నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ ఓటు ఎవరికి లాభం? ఎవరికి నష్టం? అనే మీమాంసలో రాజకీయ పార్టీల నేతలు కొట్టమిట్టాడుతున్నారు. కాగితాలపై అంచనాలు వేసుకుంటూ లెక్కలు చూసే పనిలో పడ్డారు. ఎవరికి వారు ఆసక్తికరంగా విశ్లేషణ చేసుకుంటున్నారు. మహిళల ఆలోచన కాస్త విభిన్నంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. జిల్లాలను కొన్ని ప్రాంతాల్లో సోమవారం అర్ధరాత్రి వరకు మహిళా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓటు వేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను మెచ్చిన మహిళలు తమకు ఓటు వేశారని వైకాపా నేతలు చెబుతున్నారు. తమ నేత ప్రకటించిన కొత్త మ్యానిఫెస్టో కు ఆకర్షితులై మహిళలు పెద్ద పెట్టును ఓటింగ్కు తరలివచ్చారని తెదేపా నేతలు భావిస్తున్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం ప్రభుత్వంపై వ్యతిరేక భావన కనిపిస్తోందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక
సూర్య బ్యూరో

- తెరపైకి ఆసక్తికర విశ్లేషణ
- యువతీ యువకుల ఓటు ఎవరికి చేరేను.!
- ప్రభుత్వ పథకాలే గట్టెక్కిస్తా అంటున్న వైకాపా
- ఇది కచ్చితంగా వ్యతిరేక ఓటు అంటున్న తెదేపా
- అంచనాల్లో మునిగి తేలుతున్న నేతలు

మహిళల ఆలోచన కాస్త సున్నితంగా ఉంటుందని, ప్రలోభాలకు లొంగే బలహీనతా తక్కువగా ఉంటుందని చెబుతుంటారు ఆంధ్రప్రదేశ్ లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చిన సంగతి తెలిసిందే. సుమారు సోమవారం అర్ధరాత్రి 2 గంటలవరకూ కూడా పోలింగ్ నడిచిందని ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా చెబుతున్న పరిస్థితి! ఈ ఎన్నికల పోలింగ్ లో భారీ ఎత్తున మహిళా ఓటర్లు తరలివచ్చి ఓటేయడం ఇప్పుడు ఆసక్తిగా మారింది. వీరి ఓటు ఎవరిబలం అనే చర్చ తెరపైకి వచ్చింది. అవును... ఏ ఎన్నికల్లో అయినా మహిళల ఓట్లు అత్యంత కీలకం అని చెబుతుంటారు. అంటే పురుషుల ఓట్లు కీలకం కాదని కాదు కానీ.. మహిళల ఆలోచన కాస్త సున్నితంగా ఉంటుందని, ప్రలోభాలకు లొంగే బలహీనతా తక్కువగా ఉంటుందని చెబుతుంటారు. దీంతో... ఏపీలో పెద్ద ఎత్తున మహిళా ఓటర్లు క్యూ కట్టడం ఇటు అధికార వైసీపీకి బలంగా మారిందా.. లేక, కూటమికి మద్దతుగా మారబోతోందా అనేది ఆసక్తిగా ఉంది. ఏపీలో గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం తమ సంక్షేమ పథకాలన్నింటినీ దాదాపుగా మహిళా కేంద్రంగా మార్చేసింది. డీబీటీలు, ఇంటి పట్టాలతోపాటు.. అమలు చేసిన పథకాలన్నీ గరిష్టంగా మహిళల పేరు మీదకు మార్చేసింది! దీంతో ఐదేళ్ల పాటు పథకాల డబ్బులన్నీ మహిళల ఖాతాల్లో చేరడం, వారికి జగన్ పై కృతజ్ఞతా భావం ఏర్పడిందని చెబుతున్నారు. దీంతో... కులమతాలకు అతీతంగా మహిళల గుండెల్లో జగన్ కు ప్రత్యేక స్థానం కల్పించేలా చేసిందని అంటున్నారు. మరోవైపు టీడీపీ, బీజేపీ, జనసేనతో కూడిన ఎన్డీయే కూటమి... అప్పటివరకూ వైసీపీకి అనుకూలంగా మారిన మహిళా ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే లక్ష్యంతోనే సూపర్ సిక్స్ పథకాలను రూపొందించింది! ముఖ్యంగా మిగతా 3వ పేజీలో




## వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి అరాచకం

### కారంపూడిలో భయానక వాతావరణం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో వైకాపా మూకలు మంగళవారం. మరోసారి రెచ్చిపోయారు. పోలింగ్ రోజు విధ్వంసం సృష్టించిన ఆ పార్టీ శ్రేణులు ఇవాళ కూడా దాడుల పరంపరను కొనసాగించారు. మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేటసన్నెగండ్ల గ్రామానికి వెళ్తూ మధ్యలో కారంపూడిలో ఆగారు. ఈక్రమంలో ఒక్కసారిగా తెదేపా కార్యాలయంపై దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, సమీపంలో ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. రోడ్డు పక్కన తెదేపా నేత జానీబాషా వాహనానికి నిప్పు పెట్టారు. దాడులను ఆపేందుకు యత్నించిన కారంపూడి సీఐ నారాయణస్వామిపై కూడా దాడికి తెగబడ్డారు. పట్టణంలో తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు. తెదేపా కార్యాలయానికి సమీపంలో ఉన్న చిరువ్యాపారి పున్నమ్మ తోపుడు బండిని సైతం వైకాపా మూకలు ధ్వంసంచేశాయి. మాచర్ల నుంచి వచ్చిన వారు తన ఉపాధిని ధ్వంసం చేశారని పున్నమ్మ కన్నీరు పెట్టుకుంది.



## పార్టీ నేతలకు పెరుగుతున్న

# పొలిటికల్ బీపీ

ఓటర్ల నాడి అంతు పట్టడం లేదు. పల్స్ పట్టుకోవడంలో రాజకీయ నాయకులు సతమతమవుతున్నారు. దీంతో బూతుల వారీగా ఓటింగ్ సరళి లెక్కలు వేసుకుంటూ బీపీ పెంచుకుంటున్నారు. పెరిగిన ఓట్ల తీర్పు ఎలా ఉంటుందో తెలియక సతమతమవుతున్నారు. సుమారు 21 రోజులపాటు లెక్కలు వేసుకుంటూ నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుందని చమత్కరిస్తున్నారు. పల్లెలు, పట్టణాల లో ఓటర్ల మనోగతం విభిన్నంగా ఉంది. గెలుపోటములు తెలియాలంటే జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే....

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- అంతు పట్టని ఓటర్ల ఆంతర్యం
- పల్లె, పట్టణ ఓటర్లలో మార్పు
- రాజకీయ నేతల అంచనాలకు అందని ఓటర్ల నాడి

అయితే పల్లె ఓటర్లలో ఒక రకమైన లక్ష్యం ఉందని పట్టణ ఓటర్లలో మరో రకమైన లక్ష్యం ఉందని ప్రచారం సాగుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మిగతా 3వ పేజీలో

# వైసీపీ గుండాల చేతుల్లో గాయపడిన టీడీపీ





వినుకొండ, మేజర్‌న్యూస్
పోలింగ్ రోజున వైసీపీ నేతల చేతిలో గాయపడి వినుకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం కార్యకర్తలను ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు,వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు,మాచర్ల అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసులు బాధ్యత రహితంగా వ్యవహరించారు కాబట్టి నియోజకవర్గం లో దాడులు జరిగాయని అన్నారు. దాడుల్లో ఎవరైతే పాల్గొన్నారో వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. నాలుగో తారీఖు ఫలితాలు తర్వాత ఎమ్మెల్యేలు అజ్ఞాతవాళ్ళకి వెళ్ళిపోతారని వాళ్లు మునుగోడు కాపాడుకోవడం కోసం మిమ్మల్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. గ్రామాల్లో వారు రెచ్చగొడితే మీరు రెచ్చిపోయి మా కార్యకర్తల మీద దాడి చేస్తే నాలుగో తారీఖు తర్వాత తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఎమ్మెల్యేల కోసం మీరు బలి కావద్దని హితవు పలికారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఖాకీ బట్టలు వేసుకున్నామనే ఆలోచనతో పోలీసులు పని చేయాలన్నారు. పోలీసులు ఎన్నికల కమిషన్ పరిధిలో ఉన్నామనే స్పృహలో లేకుండా ఉన్నార న్నారు. నరసరావుపేట, గురజాల,మాచర్ల లో పోలీసుల కళ్ళేదుటే దాడులు జరిగాయని,తెదేపా వారిని కొడుతుంటే సంబంధం లేదన్నట్లు పోలీసులుచూస్తున్నారని అన్నారు. మేం ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు బలగాలు పంపించటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా పోలీసులు స్వేచ్ఛగా పని చేయలేని దుస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన పర్యవసానం ఇది అన్నారు. ఎమ్మెల్యేలు చెప్పిన వారికే పోస్టింగులు ఇచ్చారు కాబట్టే వారు స్వామి భక్తి చూపిస్తూ ఇప్పటికీ వారి అనుసంణంలోనే నడుస్తున్నారని అన్నారు. జనమే ఓటు రూపంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి బుద్ధి చెప్పారన్నారు. ఇప్పటికైనా పోలీసులు సమర్థంగా పనిచేసి ఘర్షణలు నివారించాలని కోరారు.





## ఓటమి భయంతోనే అధికారపార్టీ హింసకు పాల్పడింది: జీవి



వినుకొండ, మేజర్‌న్యూస్
సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు రాజకీయ పరిణామాలపై కామెంట్ చేశారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించబోతుందని ముందునుంచీ చెబుతున్నామన్నారు. జూన్ 4వ తారీఖు ఎన్నికల లెక్కింపు తర్వాత 150 సీట్లతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబో తున్నారు. అంతేకాకుండా గణనీయంగా పెరిగిన ఓటింగ్ కూడా కూటమి విజయానికి సంకేతం అన్నారు. పల్నాడులో ఓటమిభయంలోనే అధికార పార్టీ హింసకు పాల్పడిందన్నారు. వినుకొండ లో హింసకు నూటికి వెయ్యిశాతం వైకాపా కుట్రలే కారణం అన్నారు. నూజెండ్ల, శావల్యాపురం మండలాల్లో జరిగిన హింసాకాండలపై తక్షణం అధికారులు విచారించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన హింసాత్మక ఘటనలకు వైకాపాదే బాధ్యత అని అన్నారు. హింసను అరికట్టలేని పోలీసులను తక్షణం ఇంటింకి పంపించేయాలని ఆయన అధికారులని కోరారు. ఇప్పటికైనా వైసీపీ గూండాలు రాబోతున్నది ప్రజాప్రభుత్వం అని గుర్తుపెట్టుకుని మసులుకుంటే మంచిది ఆయన హెచ్చరికలు జారీ చేశారు.

## విలేఖరి పై దాడి బాధాకరం




నరసరావుపేట, మేజర్‌న్యూస్
సార్వత్రిక ఎన్నికలో భాగంగా నరసరావుపేట ప్రాంతానికి చెందిన పవన్ కుమార్ అనే వ్యక్తి హైదరాబాదులో విలేకరుగా విధులు నిర్వహి స్తున్నాడు. ప్రకాష్ నగర్ తిలక్ స్కూల్లో తన ఓటు హక్కు వినియోగించుకొని తిరిగి హైదరాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో పల్నాడు బస్టాండ్ మున్సిపల్ హైస్కూల్ వద్ద గొడవ జరుగుతున్న సమయంలో పవన్ కుమార్ అక్కడ జరుగుతున్న దృశ్యాలను తన ఫోను ద్వారా చిత్రీకరిస్తున్నందుకు వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అతని అనుచరలు విలేఖరి పై ఒక్కసారిగా దాడి తన వద్ద ఉన్న సుమారు 70 వేల రూపాయలు ఫోన్ లాక్కొని అతని తలపై తీవ్రంగా కొట్టి గాయపరిచారు. వృత్తిరీత్యా హైదరాబాదులో నివసిస్తున్న వారు హైదరాబాదు నుంచి ఓటు వేయటానికి స్వగ్రామానికి వస్తే ఈ రకంగా దాడి చేయడం ఎంతవరకు న్యాయం అది కూడా ఒక విలేఖరి పై దాడి చేయడం ఒక బాధాకరమైన విషయం అని తన ఫోను ఇవ్వమని అడిగినా ఇవ్వలేదని అన్నారు.

## దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన బొల్లా

వినుకొండ, మేజర్‌న్యూస్
నియోజకవర్గంలోనిన్యూజండ్ల మండలం లోని నూజండ్ల గ్రామం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలను మంగళవారం ఎమ్మెల్యే బొల్లా బ్రాహ్మనాయుడు పరామర్శించారు. ఓటమి భయంతోనే ఇలాంటి దాడి కి పాల్పడుతున్నారని,గ్రామం లో గొడవలు సృష్టించి పచ్చటి పల్లెల్లో చిచ్చు పెట్టాలని చూస్తున్న తెలుగుదేశం పార్టీ వైఖరి మానుకోవాలని సూచించారు. ప్రజలను గొడవలతో భయభ్రాంతులకు గురి చేసి పైసాచిక ఆనందం పొందుతున్న తెలుగుదేశం పార్టీ వారికి,చట్ట ప్రకారం బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రమాదంలో గాయపడిన వారందరికీ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి గొడవలు మరెక్కడా కాకుండా పోలీసు శాఖ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# వైసీపీ నేతల మొహంలో ఓటమి ఛాయలు

- ఫలితాలు రాకముందే చేతులెత్తేస్తున్న వైసీపీ మంత్రులు
- జూన్ 4 నుంచి రాష్ట్రానికి మంచిరోజులు
- జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనటం , ఓటర్లలో ప్రభుత్వ వ్యతిరేకత క్షేత్రస్థాయిలో కనిపించడంతో వైసీపీ నేతల మొహంలో ఓటమి ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలీసులు విఫలమయ్యారంటూ వైసీపీ మంత్రులు మాట్లాడటంపై ఆయన మండిపడ్డారు.. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ శ్రేణులు తమ నేతలపై దాడులు చేసారంటూ మొసలికన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. పల్నాడు జిల్లాలో విధ్వంసకాండకు పాల్పడింది , వాహనాలను ధ్వంసం చేసింది వైకాపా నేతలు కాదా అని ప్రశ్నించారు. ప్రజలు కూటమికి మద్దతుగా నిలవడంతో తట్టుకోలేని స్థితిలో ఎన్నికల అనంతరం కూడా కారంచెడులో టీడీపీ ఆఫీసుపై దాడి చేయటం , సీఐ పై చేయి చేసుకోవటం వైకాపా అరాచకాలకు పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఐదేళ్ళ మీ అరాచకాలను, దాష్టీకాలను దుర్మార్గాలను అరికట్టాల్సిన పోలీసుల చేతుల్ని అధికార మదంతో కట్టేసిన మీరు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పోలీసులు మీ అసాంఘిక కార్యక్రమాలకు వత్తాసు పలికితే మంచివారు లేకపోతే దుర్మార్గులా అని ప్రశ్నించారు. మీ అరాచకాలను టీడీపీ జనసేన శ్రేణులు ప్రతిఘటిస్తే పోలీసుల చేతకానితనంగా మీరు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎన్నికలకు ముందు వై నాట్ 175 అంటూ డాంబికాలు పోయిన వైసీపీ నేతల నోటివెంట బేలతనం మాటలు వింటుంటే రానున్న ఓటమి కళ్ళముందే కదలాడుతుందని ఎద్దేవా చేశారు. ఫలితాలు రాకముందే వైసీపీ నేతలు కాడివదిలేయటంతో వైసీపీ క్యాడర్ మొత్తం నిరాశానిస్పృహల్లో మునిగిపోయిందన్నారు. జూన్ నాలుగు తరువాత ప్రజల ఆశీస్సులతో రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయని ఆళ్ళ హరి అన్నారు.

## ఎన్నికల పరిశీలకుల సమక్షంలో
# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



మంగళవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్, తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు కార్తీక, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ఆర్ డి ఓ పి. శ్రీఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, జీయంసి అదనపు కమిషనర్ కె. రాజ్యలక్ష్మీ , లతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం , ఏడు శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవియం లు వుంచిన స్ట్రాంగ్ రూములకు సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల మ్యాన్ పవర్ నోడల్ అధికారి శైలజ, ఐటీ నోడల్ అధికారి రఘు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఈఆర్వో బీమారావు , పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు పునరుద్ధరణపై ఈసీ, పోలీసులు దృష్టిపెట్టాలి :చంద్రబాబు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సోమవారం జరిగిన పోలింగ్‌లో వైకాపా గూండాల దాడులను ధైర్యంగా ఎదురించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలపై పోలింగ్ అనంతరం కూడా దాడులకు తెగబడుతున్నారని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. పల్నాడు, చంద్రగిరి సహా పలుచోట్ల ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం ఆందోళనకరమన్నారు. ఎన్నికల సంఘం, పోలీసు ఉన్నతాధికారులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించడంపై దృష్టి పెట్టాలని కోరారు. హింసను ప్రేరేపిస్తున్న శక్తులపై కఠినంగా వ్యవహరించి ప్రజలకు రక్షణ కల్పించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## నేపాల్ - ఇండియా డ్యాన్స్ అవార్డుకు రాధామాధవ విద్యార్థులు



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** నేపాల్ రాజధాని కాట్మండ్‌లో టూరిజం బోర్డ్ ఆడిటోరియం ఈ నెల 19న ఇండో నేపాల్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ కల్చరల్ ఫెస్టివల్ అవార్డ్స్ ప్రధానోత్సవ సభ జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులకు నగరంలోని ప్రముఖ నృత్య సంస్థ రాధామాధవ నాట్య కళాక్షేత్రం విద్యార్థులు కె. పూజిత, జి. కాత్యాయిని కీర్తన, ఐ. చైతన్య, సీహెచ్. జె. రంగమానసలు ఎంపికైనట్లు సంస్థ నిర్వాహకులు నాట్యాచారి యస్.కె. ఖలీల్ తెలిపారు. ఈ సందర్భంగా పలు కళాసంస్థలు నృత్య కళాకారులు అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలం చింతలపూడి–మాచవరం ప్రధాన రహదారి జి బి సి రోడ్డు పై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఓ వ్యక్తి మృతి చెందాడు.మాచవరం గ్రామానికి చెందిన ఓ ద్విచక్ర వాహనదా రుడు చింతలపూడి శివారు లో సైకిల్ పై వస్తున్న ఓ వ్యక్తిని ఢీకొనగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన నేపథ్యంలో జి బి సి రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఘటనా స్థలానికి పొన్నూరు రూరల్ పోలీసులు చేరుకున్న కొని వివరాలు సేకరిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెరిగిన మహిళల ఓటింగ్ ఎటువైపు?

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఇప్పటికే జగన్ అమలులోకి తెచ్చిన అమ్మఒడి పథకాన్ని ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ ఇస్తామని చెప్పడంతో పాటు ఏటా మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం వంటి పథకాలు తెచ్చింది. దీంతో... వీటికి కూడా ఓవర్గం మహిళా లోకం ఆకర్షితులు అయ్యి ఉండొచ్చని చెబుతున్నారు. ఈ విధంగా మహిళా ఓటర్లు ఆకర్షించడంలో వైసీపీ, కూటమి.. పోటాపోటీగా వ్యవహరించాయని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలోనే... పోలింగ్ రోజు మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు వేయడానికి తరలిరావడం జరిగిందని అంటున్నారు. మరి వీరంతా ఇప్పటివరకూ జగన్ చేసిన, రేపు చేయబోతున్నట్లు చెబుతున్న పథకాలకు ఆకర్షితులై ఇలా పోటెత్తారా.. లేక, సూపర్ సిక్స్ ని నమ్మి వచ్చారా అనేది తెలియాలంటే జూన్ 4వరకూ వేచి చూడాలి.

## ఆరున్నర ఎకరాల గడ్డివాము దగ్ధం

**రోజు వ్యవధిలో ఇద్దరు సోదరుల గడ్డివాములకు నిప్పు**

**రూ. లక్ష వరకు ఆస్తి నష్టం**

**తెనాలి, మేజర్ న్యూస్ :** రూరల్ మండలం కొలకలూరు గ్రామం బాపయ్యపేటలో మంగళవారం మధ్యాహ్నం రైతు ముత్తే శ్రీనివాసరావు(50)కు చెందిన ఆరున్నర ఎకరాల గడ్డివాము దగ్ధమైంది.చుట్టుపక్కల వారు మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించిన ఎలాంటి ఫలితం లేకుండాపోయింది.అనంతరం సమాచారం తెలుసుకున్న తెనాలి అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.రైతు ముత్తే శ్రీనివాసరావు మాట్లాడుతూ సోమవారం మా సోదరుడైన శ్రీనివాసరావు గడ్డివాము కూడా రెండున్నర ఎకరాల కాలిపోయిందని దానిని దృష్టిలో ఉంచుకుని ఎండాకాలం అవడంతో నా గడ్డివాము వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా ఏర్పాటు కూడా చేసుకున్నానని అయిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్త పరిచారు.గడ్డివాము వద్ద అగ్గిపెట్ట కూడా ఉందని వాపోయారు.మొత్తానికి ఎవరో ఉద్దేశ్యంతో చేశారన్నారు. ఆస్తి నష్టం లక్ష రూపాయల వరకు జరిగిందని తెలిపారు.



# పార్టీ నేతలకు పెరుగుతున్న పొలిటికల్ బీపీ

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి చెదురు మదురు సంఘటనలు మినహా బ్రహ్మాండమైన ఓటింగ్ జరిగింది. పల్లె పట్నం తేడా లేకుండా ఈసారి జనాలు విరగబడి ఓటేశారు. అయితే పల్లె ఓటర్లలో ఒక రకమైన లక్ష్యం ఉందని పట్టణ ఓటర్లలో మరో రకమైన లక్ష్యం ఉందని ప్రచారం సాగుతోంది. ఇద్దరిదీ భవిష్యత్తుకి సంబంధించిన బెంగగానే చూస్తున్నారు. ఈ ప్రభుత్వం పోతేనే భవిష్యత్తు అని ఒక సెక్షన్ అలాగే ప్రభుత్వం ఉంటేనే ఫ్యూచర్ అని మరో సెక్షన్ బలంగా బటన్ నొక్కిన నేపధ్యాన్ని స్థూలంగా అంతా చూస్తున్నారు. ఈ మధ్యలో ఇంకా చాలా రకాలైన కుల సమీకరణలు కూడా ఉన్నాయని చెప్పాలి. ఏది ఎలా చూసుకున్నా జిల్లా ఓటర్ ఓటెత్తాడు. అది కూడా జోరుగానే. దాంతో ఈ పెరిగిన ఓటింగ్ తమకు లాభమా లేక నష్టమా అన్నదే అధికార వైసీపీతో పాటు విపక్ష టీడీపీ కూటమిలో చర్చోపచర్చగా సాగుతోంది. మరో వైపు చూస్తే ఏపీలో అధికార పక్షానికి వ్యతిరేకత అయితే పూర్తి స్థాయిలో లేదు. అలాగే కొన్ని విషయాలలో అనుకూలత ఉంది. అదే విధంగా విపక్ష కూటమికి అనుకూలత కొన్ని అంశాలలో ఉంది. ఇలా ఒక సంక్లిష్టమైన వాతావరణంలో జరిగిన ఎన్నికలుగా 2024 ఏపీ అసెంబ్లీ పోలింగ్ ని చూసి తీరాలని అంటున్నారు. ఏపీలో రెండు ప్రభుత్వాలను జనాలు చూసి ఇస్తున్న అచ్చమైన స్వచ్ఛమైన తీర్పుగా కూడా దీనిని భావించాలి అని అంటున్నారు. అయిదేళ్ళ జగన్ పాలన అలాగే విభజన ఏపీలో అయిదేళ్ళ చంద్రబాబు పాలన చూసారు. ఈ రోజున వారి మ్యానిఫెస్టో కంటే కూడా వారి పాలనలో వారు ఇచ్చే ప్రాధాన్యతలు వారికి వేటి మీద ఫోకస్ ఉంది. వేటి మీద లేదు అన్న అంశాలు ఈ పదేళ్లలో జనాలకు క్షుణ్ణంగా తెలుసు. ఇక తమకు ప్రభుత్వం నుంచి ఏమీ కావాలో బాగా తెలుసు. అలాగే ఎవరు అధికారంలో ఉంటే ఏపీ ప్రగతి గతిన సాగుతుంది అన్నది కూడా తెలుసు. ఇలా అన్ని రకాలుగా విశ్లేషించుకుని మరీ ఓటెత్తినట్లుగానే ఈ భారీ పోలింగ్ ని చూడాలి. అటు వైసీపీ ఇటు టీడీపీ అటు జగన్ ఇటు చంద్రబాబు ఈ ఇద్దరూ కూడా జనాలకు తెలిసిన వారు. వారి రాజకీయ జీవితం కూడా తెరచిన పుస్తకం. వారి పాలన కూడా చూసి ఉన్నారు. ఇలా తీసుకుంటే కనుక జనాలకు జవాబు చెప్పడం చాలా సులువు. అలాగే తమదైన తీర్పు ఇవ్వడం కూడా సులువు. అదే సమయంలో ఈ ఇద్దరి విషయంలో కచ్చితమైన అభిప్రాయానికి రావడం కూడా కొంత ఇబ్బంది. ఇలా అనేక శషబిషలకు అవకాశం ఉన్న ఈ ఎన్నికలలో ఓటర్లు మాత్రం సామాజిక పరంగా ప్రాంతీయ పరంగా అలాగే అర్బన్, రూరల్ అన్న దాని పరంగా చీలిపోయారు అని స్పష్టంగా అర్థం అవుతోంది. దాంతో ఈసారి జరిగిన భారీ పోలింగ్ ఎవరికి అనుకూలం ఎవరికి ప్రతికూలం అంటే కచ్చితంగా చెప్పలేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. ఎవరెన్ని విశ్లేషించినా ఓటర్ మాత్రం గుంభనంగా ఉన్నాడు. తన బటన్ తాను నొక్కేసి వెళ్ళిపోయాడు. ఆ ఓటు మాదే అంటే మాదే అని రెండు పార్టీలు అనుకోవచ్చు. కానీ ఎవరికి నిజంగా పడింది అన్నది మాత్రం జూన్ 4న తెలుస్తుంది. అంతవరకూ పార్టీలకు హై బీపీ తప్పదు అని అంటున్నారు.

# కంటికి రెప్పలా కాపాడుతాం

**ఈవీఎం ల భద్రపరిచే గదులను పరిశీలించిన కలెక్టర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సోమవారం రాత్రి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారిలతో కలసి ఆచార్య నాగార్జున యూనివర్శిటిలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవియం లను స్ట్రాంగ్ రూముకు తరలించే ప్రక్రియను పరిశీలించారు.. భద్రపరచే స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పోలింగ్ సిబ్బంది నుండి ఈవియం లను తీసుకొనే రిసెప్షన్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు.. ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్ వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి వాటిని కంటికి రెప్పలా కాపాడుతామని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి చెప్పారు.

## నరసరావుపేట పార్లమెంట్ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌కు సీల్

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పల్నాడు జిల్లాలోని నరసరావుపేట పార్లమెంట్. పరిధిలో ఎన్నికలు జరిగిన మాచర్ల, గురజాల, పెదకూరపాడు, సత్తెనపల్లి, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాల పరిధిలోని ఈవీఎంలను మంగళవారం స్థానిక నరసరావుపేట కాకాని వద్ద గల జేఎన్టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో భద్రపరిచారు. ఈవీఎం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన గదులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శివశంకరులోతేటి తో పాటు సాధారణ ఎన్నికల పరిశీలకులు బూరే సర్వేశ్వర నరేంద్ర, శ్రీహరి ప్రతాప్ సింగ్ షా హి తో కలిసి పరిశీలించారు. అనంతరం స్ట్రాంగ్ రూములకు సీలు వేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ బిందు మాధవ్, రైనీ కలెక్టర్ కల్పశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినందుకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని రోజులుగా ముందస్తు పక్కా ప్రణాళికతో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ముందుండి నడిపించి జిల్లాలో ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా, గుంటూరు జిల్లాలో ఎక్కడా రిపోలింగ్ లేకుండా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల విధి నిర్వహణలో తనకు పూర్తిగా సహాయ సహకారాలు అందించి.. ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను జిల్లా పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో అక్కడక్కడ చెదురు మదురు సంఘటనలు మినహా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు నిర్వహించిన పోలీసు యంత్రాంగానికి.. జిల్లా ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు అందించిన సహకారాలకు పేరుపేరునా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపినారు.



# తెనాలి ఎమ్మెల్యే శివకుమార్‌పై కేసు నమోదు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పోలింగ్ కేంద్రంలో ఓటరుపై దాడికి పాల్పడిన ఘటనలో తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు గొట్టిముక్కల సుధాకర్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఎమ్మెల్యేతోపాటు మరో ఏడుగురు తనపై దాడి చేసినట్లు సుధాకర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఏం జరిగిందంటే..**

గుంటూరు జిల్లా తెనాలి ఐతానగర్ పోలింగ్ కేంద్రానికి ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం 11 గంటల సమయంలో వచ్చారు. అయితే అందరితో కలిసి క్యూలైన్‌లో రాకుండా.. నేరుగా పోలింగ్ బూత్‌లోకి దర్జాగా వెళ్లిపోయి ఓటు వేశారు. అప్పటికే దాదాపు రెండు గంటల నుంచి క్యూలైన్లో ఉన్న ఓటర్లు తీవ్ర అసహనానికి గుర య్యారు. వారిలోంచి గొట్టుముక్కల సుధాకర్ అనే వ్యక్తి అందరూ క్యూలైన్లో నిలబడి వచ్చి ఓటు వేయాలని వ్యాఖ్యానించారు. ఓటు వేసి వచ్చిన ఎమ్మెల్యేకు ఆయన అనుచరులు సుధాకర్ అన్న వ్యాఖ్యల గురించి చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్... 'నువ్వెవరివి రా చెప్పడానికి' అంటూ ఓటరు సుధాకర్ చెంపపై కొట్టారు. దాంతో ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైన సుధాకర్.. తానేం చేస్తున్నానో కూడా తెలియని స్థితిలో, అదే వేగంతో తిరిగి ఎమ్మెల్యే శివకుమార్ చెంపపై లాగి ఒక్కటి కొట్టారు. ఊహించని ఈ

**ఓటరు పై చేయి చేసుకున్న కేసులో..**

పరిణామంతో ఎమ్మెల్యే అవాక్క య్యారు. ఆయన వెంట ఉన్న కుటుం బసభ్యులు, అనుచరులు వెంటనే సుధాకర్‌పై దాడిచేసి విచక్షణా రహితంగా పిడిగుద్దులు కురిపిం చారు. కాళ్లు, చేతులతో ఎడాపెడా ఎక్కడ పడితే అక్కడ దాడి చేశారు. బాధితుడి ఆర్తనాదాలను విన్న పోలీసులు.. వారి మధ్యకు వచ్చి విడదీసే ప్రయత్నం చేసినా ఫలిం చలేదు. శివకుమార్ అనుచరులు సుధాకర్‌ను ఇంకా కొడుతూనే ఉన్నారు. వారి నుంచి ఎలాగోలా ఆయనను బయటకు తీసుకొచ్చి, పోలీసు వ్యాన్‌లో తరలిం చారు. వ్యాన్ వద్దకు తీసుకువెళ్తున్న సమయంలోనూ పోలీసుల సమక్షం లోనే సుధాకర్‌పై దాడి చేస్తూనే ఉన్నారు.

# జూన్ 4న నా గెలుపు చూస్తారు

**జరిగిన ఘటనపై ఎవరెవరు ఉన్నారో దర్యాప్తు చేపడతా**
**త్వరలోనే నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తా**
**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, మేజర్ న్యూస్ :** నా గెలుపు జూన్ 4వ తేదీన చూస్తారని, ఎన్నికలకు రెండు నెలలు ముందు వచ్చిన నాయకులను నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ఓటర్లు లేరని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.మంగళవారం వైసీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జూన్ 4న నా గెలుపు చూస్తారని రెండు నెలల ముందు వచ్చే నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.నిజమేందో అబద్ధమెందో ప్రజలకు తెలుసని, నిన్న జరిగిన ఘటనపై తెదేపా,జనసేన నాపై దుష్ప్రచారం చేస్తున్నారని నేనేంటో నియోజకవర్గ ప్రజలకు తెలుసని ఆ ఘటనపై దర్యాప్తు చేస్తున్నానని అంతా కుట్రపూరితంగా జరిగిందన్నారు.ఈ ఘటనలో ఎవరెవరి పాత్ర ఉందో అది నాకు తెలుసని త్వరలోనే ప్రజలకు తెలియజేస్తానని చెప్పారు.నేటి నుంచి గమనించండి ఎవరెవరు ఎక్కడ ఉంటారో ప్రస్తుతం నేను పార్టీ కార్యలయంలోనే ఉన్నానని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో నా గురించి తప్పుగా ప్రచారం చేసిన నేనేంటో,నా కుటుంభం ఏంటో, మా నాన్నకు మా కుటుంబానికి నియోజకవర్గ ప్రజలకు ఉన్న సంబందాలు అందరికి తెలుసన్నారు.ఏఎస్ఎన్ కళాశాల చైర్మన్ గా విద్యార్థుల పట్ల,తల్లిదండ్రుల పట్ల ఏ విధంగా ఉంటానో తెలుసని, నిన్న ఓటు వినియోగించుకున్న ఓటరు మహాశయులకు, కష్టపడిన వైఎస్సార్ కార్యకర్తలకు,వైయస్సార్ అభిమానులకు, ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.



మంగళవారం స్థానిక నరసరావుపేట కాకాని వద్ద గల జేఎన్టీయూ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో ఈవీఎం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే ఏర్పాటును జిల్లా ఎన్నికల అధికారి శ్రీ శివశంకరులోతేటి సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీ బూరే సర్వేశ్వర నరేంద్ర, శ్రీహరి ప్రతాప్ సింగ్ షా హి తో కలిసి పరిశీలించిన అనంతరం స్ట్రాంగ్ రూములకు సీలు వేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ బిందు మాధవ్, రైనీ కలెక్టర్ కల్పశ్రీ తదితరులు పాల్గొన్నారు...

## ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు : గళ్ళ మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఈ ఎన్నికల సంగ్రామంలో నాకు అండగా నిలిచిన ప్రజలకు , నాకు మార్గ దర్శకులు గా నిలిచిన పార్టీ నాయకులు, పెద్దలకు నా నమస్సుమాంజలనీ తెలుపుతున్నట్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి గళ్ళ మాధవి తెలిపారు. మంగళవారం ఓ పత్రిక ప్రకటనను గళ్ళ మాధవి విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రేపు నేను గెలిచిన తరువాత మీకు సుపరిపాలన ను మన బాబు గారి నాయకత్వంలో మీ ముందరకు తేవాలి అనేది నా సంకల్పం. నా ఈ సంకల్పం సఫలం అవుతుంది అని ఆశిస్తూ, నన్ను ఆదరించిన ఈ నియోజక ప్రజలకు ,మార్గదర్శకులకు నా వందనాలు తెలుపుకుంటున్నానీ గళ్ళ మాధవి తెలిపారు.

## కాశీలో పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళవారం వారణాశిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సతీసమేతంగా కాశీ విశ్వనాథుని ఆలయానికి వెళ్లి పూజలు, అభిషేకం చేశారు.చ. పవన్ కళ్యాణ్ , ఆయన భార్య అనా కొణిదెల ఆలయ ప్రాంగణాన్ని తిలకించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖా మంత్రి అరుణ్ కుమార్ సక్సేనా పవన్ కళ్యాణ్ వెంట ఉన్నారు.

### నేడు కళాకారులకు వై.కె. స్మారక పురస్కారాలు

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**

స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు ఆధ్వర్యంలో, యువ కళావాహిని నిర్వహణలో బుధవారం కళాకారులకు వైకె నాగేశ్వరరావు 73వ జయంతి సందర్భంగా వై.కే నాగేశ్వరరావు స్మారక పురస్కారాల సభ జరుగుతుందని సంస్థ ప్రధాన కార్యదర్శి వై. మల్లికార్జునరావు తెలిపారు. ఈ పురస్కారాలను హాస్యావధాని డాక్టర్ శంకర్ నారాయణ, లఘు చిత్ర దర్శకుడు గుమ్మడి ప్రేమచంద్, రంగస్థల నటి గుడివాడ లహరి, రంగస్థల నటుడు మువ్వా పెదబాబురెడ్డిలను వైకే నాగేశ్వరరావు స్మారక పురస్కారంతో సత్కరించనునట్లు తెలిపారు. సభ అనంతరం గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ వారిచే మూల్యం నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా: ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి



రెంటచింతల, మేజర్‌న్యూస్
మీ కష్టసుఖాల్లో తోడుగావుంటా చివరిక్షణం వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకు అండగా ఉంటా..ఎవరూ అధైర్యపడొద్దు అంటూ మాచర్ల టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి హామినిచ్చారు. ఎన్నికల సందర్భం గా వైకాపా నాయకుల చేతిలో గాయపడ్డ రెంటాల గ్రామ టీడీపీ నేతలైన గొంటు నాగమల్లేశ్వర రెడ్డి తో పాటు ఇతరులను పిడుగురాళ్ల ఆసుపత్రిలో మంగళవారం నాడు పరామర్శిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి చెందిన ఏ కార్య కర్త,నేతకు నష్టం జరిగినా తనకు జరిగినట్లుగా భావిస్తానని ఎల్లప్పుడూ తోడుంటానన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్లను కోరారు.వైద్య ఖర్చులకు నగదు ఇవ్వపోతే తీసు కోవడానికి నిరాకరిస్తూ దేవుని దయ వలన మీరు ఒకస్థా యిలో వుంటే అదే చాలని ఆ ఊర్లో మమ్ములను ఎన్నికల సందర్భంగా చావబాదడం, ఓటింగ్ కు రానీయకపోవడం, కారం చల్లడం ఇవేమీ కొత్తేమి కాదని బాధిత కుటుంబీకులు వాపోయారు. చంద్రబాబు నాల్గవ సారి సీఎం కాగానే పల్నాడు లో ప్రశాంత వాతావరణం ఏర్పడు తుందని ఆ మాటకు కట్టుబడి ఉంటానని బ్రహ్మారెడ్డి అన్నారు. ఈయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సుమంత్ రెడ్డి,మాజీ డీసీ చైర్మన్ నల్లబిరుదు నరశిం హారావు,మాజీ పిహెచ్సి చైర్మన్ బోడపాటి రామ కృష్ణ,శౌరెడ్డి, రాయపరెడ్డి,గోగుల వెంకట్రామిరెడ్డి, ఆదూరి శివ తదితరులున్నారు.

## పెదకూరపాడు నియోజకవర్గం లో 89.18 శాతం ఓటు హక్కును వినియోగం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
పెదకూరపాడు నియోజకవర్గంలో మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 89.18 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 2 లక్షల 32వేల453 మంది ఓటర్లు ఉండగా 2 లక్షల 7307 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు లక్ష 18 వందల 33 మంది ఓటర్లు, మహిళలు లక్ష 5వేల 469 పంది ఓటర్లు, ఇతరులు ఐదుగురు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నియోజకవర్గ కూటమి సభ్యులకు ధన్యవాదాలు: భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మేజర్‌న్యూస్



పెదకూరపాడు నియోజకవర్గంలోని ఓటర్లు చైతన్యానికి మారుపేరని,మరో మారు నిరూపితమైందని పెదకూరపాడు నియోజకవర్గ కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు.ఈనెల 13వ తేదీ జరిగిన పోలింగ్కు ఉదయం ఆరు గంటలకే బారులు తీరి ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకునేందుకు గంటల తరబడి పోలింగ్ బూతులలో వేచి ఉండడం వెల్లివిరిసిన ప్రజా చైతన్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. పెద్ద ఎత్తున ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న టిడిపి, జనసేన, బిజెపి కుటుంబ సభ్యులకు, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పేరుపేరునా ప్రవీణ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్పీ ఆధ్వర్యంలో కవాత్







పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్
నరసరావుపేట పట్టణంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కవాత్ నిర్వహించారు. సోమవారం నాడు జరిగిన ఇరు వర్గాల ఘర్షణ ల ఘర్షణల కారణంగా నరసరావుపేట పట్టణంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హెచ్చరికలు జారీ చేశారు. ఇరువర్గాల ఇరు వర్గాల నాయకులను కలిసి పట్టణంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా ఉండేందుకు ఇరువర్గాల నాయకులు ఇంటిదగ్గర పోలీసులు మోహకరించి ఉన్నారు. ఎవరైనా అసంగిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

## పచ్చమూకల విధ్వంసకాండ.. వైసీపీ కార్యకర్తలపై దాడులు



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో ఓటమి భయంతోనే టీడీపీ నేతలు దాడులకు తెగబడ్డారని పెదకూరపాడు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు మండలం కంభంపాడులో టీడీపీ నేతల దాడులలో గాయపడ్డ వైఎస్సార్సీపీ నేతలను, కార్యకర్తలను గుంటూరు శ్రావణి హాస్పిటల్ లో ఆయన పరామర్శించారు. ఎన్నికల్లో వైస్సార్సీపీ గెలుస్తుందనే భయంతోనే టీడీపీ వాళ్లు దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. పోలీసులు వెంటనే దాడులకు కారణమైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కంభంపాడు గ్రామ సర్పంచ్ అత్తిమళ్ల నాగేశ్వరారవు, అత్తిమళ్ల తిరుపతిరావు, అత్తిమళ్ల ప్రవీణ్, సురేష్,నెట్టెం పున్నారావులను నంబూరు శంకరరావు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

# ఈవీఎం లా భద్రత ఏర్పాట్లు పూర్తి జిల్లా ఎస్పీ



పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎన్టీయూ కళాశాల లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మంగళవారం జె ఎన్ టి యు కళాశాలను సందర్శించి స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ గార్డును, బందోబస్తును మరియు భద్రత చర్యలను పరిశీలించి, పర్యవేక్షించించిన పల్నాడు జిల్లా ఎస్పీ అధికారులు ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా నిన్న ఆయా గ్రామాల్లో జరిగిన గొడవలకు సం బంధించి, మరల ఎటువంటి అవాంఛనీయ సం ఘటనలు చోటు చేసుకునే అవకాశం లేకుండా ఆ ప్రదేశాల్లో పికెట్లు ఏర్పా టు చేయడం జరిగినదని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు వారు అందరూ సంయ మనం పాటించాలని, మీకు ఏమైనా ఇబ్బం దులు ఎదురైన యెడల పోలీస్ వారికి సమా చారం అందించాలని, నిరంతరం మీకు అందు బాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.



# పల్నాడులో పోలీసుల కళ్లెదుటే దాడులు: లావు,జీవీ

## వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో టీడీపీ కార్యకర్తలను పరామర్శించిన లావు,జీవీ



వినుకొండ మేజర్ న్యూస్: పల్నాడులో పోలీసుల కళ్లెదుటే దాడులు జరుగుతున్నా పోలీస్లు కనీస రక్షణ చర్యలు తీసుకోలేకపోతున్నారని తెలుగుదేశం పార్టీ వినుకొండ అసెంబ్లీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు అన్నారు.ఇకనైనా ఖాకీ బట్టలు వేసుకున్నామనే కనీస స్పృహతో పోలీసులు పనిచేయకపోతే పల్నాడులో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉండదని వారిద్దరు పేర్కొన్నారు.వైసీపీ దాడుల్లో గాయపడి వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నూజండ్ల,బొల్లాపల్లి మండలం పేరూరుపాడు తెదేపా కార్యకర్తలను జీవీ ఆంజనేయులు,లావు శ్రీకృష్ణదేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మంగళవారం పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ వినుకొండ హింసకు నూటికి వెయ్యిశాతం వైసీపీ కుట్రలు, పోలీసుల అలసత్వమే కారణమన్నారు. నూజండ్ల, బొల్లాపల్లి మండలాల్లో జరిగిన హింసకు కారణమైన ప్రతిఒక్కరిని అరెస్టు చేసి జైలులో పెట్టాలని, కఠిన శిక్షలు పడేలా చేయాలని జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆస్పత్రికి వచ్చి చూస్తే చాలా హృదయవిదారకంగా ఉందన్నారు. నూజండ్ల, గుట్లపల్లి, చెరుకుంపాలెంలో దళితులపై దాడులను హేయమైన చర్యగా పేర్కొన్నారు జీవీ. మాచర్ల, కారంపూడిలో వైసీపీ మూకలు యథేచ్ఛగా దాడులు చేస్తున్నారన్నారు. చివరికి కారంపూడి సీఐ మీదే దాడి చేయడం స్థానిక వైసీపీ హింసాప్రవృత్తికి నిదర్శనమన్నారు. సీఎం జగన్‌రెడ్డి ఆదేశాల మేరకే క్షేత్రస్థాయి హింసకు పాల్పడుతున్నారని తమకు సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యేలు బొల్లా, పిన్నెల్లి లాంటి వారికి రోజులు మూడబట్టే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఐనవోలు ఎస్సై లక్ష్మీనారాయణరెడ్డి యూనిఫాం తీసేసి వైసీపీ కండువా కప్పుకుంటే మేలన్నారు. ఆ స్థాయిలో వైసీపీకి కొమ్ము కాస్తున్నారని ధ్వజమెత్తారు.

ఇళ్లపైకి వెళ్లి దాడులు చేయడం అమానుషమన్న జీవీ ఆంజనేయులు పిన్నెల్లి లాంటి మానవ మృగాలను ఎందుకు హౌస్ అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. తాను పుట్టిన తర్వాత వినుకొండలో ఇటువంటి గొడవలు చూడలేదని, తక్షణమే హింసను కట్టడి చేసే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎక్కడైతే తెలుగుదేశం పార్టీకి పట్టు ఉండి కూటమికి ఆధిక్యం వస్తుందనుకున్న ప్రాంతాల్లో కావాలని వైసీపీ వాళ్లు హింసకు పాల్పడ్డారన్నారు. మాచర్ల, గురజాల, నరసరావుపేట, వినుకొండలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, ఇప్పటికైనా పోలీసులు తమ విధులు గుర్తెరిగి శాంతిభద్రతలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రస్తుత వైసీపీ హింసలో ఎస్సీ, ఎస్టీ, బీసీలే సమిధలుగా మారుతున్నారని అన్నారు. ఈ హింసను చూస్తుంటే పోలీసులు పూర్తిగా వారి విధులను మరిచిపోయినట్లు కనిపిస్తోందన్నారు ఎంపీ లావు. నిజానికి ఐదేళ్లుగా ప్రజలు ఈ హింస, రౌడీయిజానికి పూర్తిగా విసిగి వేసారి పోయారని అందుకే ఈ ప్రభుత్వం మారాలని కోరుకున్నారని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు భారీ ఎత్తున తరలిరావడం కూడా దానికి సంకేతమన్నారు. ఓటమి సంకేతాలను గమనించే వైసీపీ వాళ్లు దాడులు చేస్తున్నారని అన్నారు. పోలీసులు కూడా వాస్తవాలను అర్థం చేసుకుని ప్రజల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## వైసిపి నేతల దాడుల్లో గాయపడిన టిడిపి, జనసేన వారిని పరామర్శించిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రవీణ్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఈనెల 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూటమి విజయం సాధించటం ఖాయమని నియోజకవర్గంలోని పలు గ్రామాలలో వైసిపి నేతలు కవింపు చర్యలతోపాటు పలువురు టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలపై దాడులు చేశారని దాడిలో గాయపడిన వారిని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మంగళవారం పరామర్శించారు.అమరావతి మండలంలోని ఊటుకూరులో గాయాలు పాలైన వారి గృహాలకు వెళ్లి పరామర్శించి మీకు నేను అండగా ఉంటాను అంటూ ధైర్యాన్నిచ్చారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. క్రోసూరు మండలానికి చెంది వైసిపి మూకల దాడిలో గాయపడి సత్తనపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురుని భాష్యం ప్రవీణ్ పరామర్శించి మీకు నేను అండగా ఉంటాను అంటూ భరోసా ఇచ్చారు.

## భారతీయ సాహిత్యంలో మాతృమూర్తికి విశిష్ట స్థానం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్‌న్యూస్: ప్రాచీన భారతీయ సాహిత్యం నుండి నేటి వరకు కవులు తమ తమ కావ్యాలలో మాతృమూర్తికి విశిష్ట స్థానం కల్పించారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ బీరం సుందరరావు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ సౌజన్యంతో రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మాతృదినోత్సవ కార్యక్రమం జరిగింది. సభకు సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తూనుగుంట్ల రాధాభాయ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బీరం సుందరరావు ప్రసంగిస్తూ మన సంస్కృతిలో మాతృమూర్తికి విశిష్ట స్థానం ఉందన్నారు. అందుకే మనం మాతృదేవో భవః అని ముందుగా తల్లికి ప్రణవిల్లుతామన్నారు. సభలో సంస్థ కార్యదర్శి ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి. నాగరాజ్యలక్ష్మి, మంజుల ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి సేవాసంస్థ నిర్వాహకులు గుళ్ళపల్లి రాఘవేంద్రరావు తదితరులు ప్రసంగించారు.

# నష్టపోయిన బాధితులకు ఆర్థికసాయం అందించిన యరపతినేని శ్రీనివాసరావు

-తంగెడ గ్రామంలో గాయపడ్డ తెదేపా కార్యకర్తలను పరామర్శించిన యరపతినేని శ్రీనివాసరావు
-జూన్ 4 తర్వాత యరపతినేని
-రాజకీయం చూస్తారని వైసీపీ నాయకులను హెచ్చరించిన యరపతినేని
-ఓటమి భయంతోనే వైసిపి నాయకులు బాంబులు దాడికి దిగారు





దాచేపల్లి మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని తంగెడు గ్రామంలో సోమవారం వైసీపీ రౌడీ మూకల పెట్రోల్ బాంబు దాడులలో దెబ్బతిన్న షాపులను పరిశీలించి , నష్టపోయిన తెలుగుదేశం పార్టీ బాధితులైన మోతాదు బుడే సాహెబ్ రూ. 1,00,000, షేక్ రంజాన్ వలి రూ. 50,000, తండా జానీ రూ. 50,000 "రూపాయలను గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అనంతరం వైసీపీ రౌడీ మూకల దాడిలో గాయపడి ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పి ,ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నాను అని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా మీడియా సమావేశంలో యరపతినేని మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైసీపీ రౌడీ మూకలు దాడులకు దిగారని, కనీసం వికలాంగులనే జ్ఞానం కూడా లేకుండా వారిపై విచక్షణ రహితంగా దాడి చేశారని, దాడిలో సుమారు 10 ద్విచక్ర వాహనాలు, నాలుగు దుకాణాలు మంటల్లో దగ్ధమయ్యాయి. జూన్ 4



తర్వాత యరపతినేని రాజకీయం అంటే ఏంటో వైసీపీ నాయకులకు రుచి చూపిస్తానని హెచ్చరించారు. గురజాల నియోజకవర్గంలో కాసు మహేష్ రెడ్డి ధన దాహానికి 8 మంది చిన్నారులు చనిపోయారు , ఎస్సీ ,ఎస్టీ , బిసి, మైనార్టీలు ,కాపులు 11 మందిని దుర్మార్గంగా చంపారని, వైసీపీ అరాచక పాలనకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పి ఇంటికి పంపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లంకొండ బద్రి, అక్కినపల్లి బాలయ్య, చింతపల్లి హసన్ అహ్మద్, చికెన్ జానీ భాష, అంబటి నవకుమార్, అంబటి మల్లి, నాయబ్ అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా అరాచకాలకు చరమగీతం

పల్నాడు జిల్లాలో ఎన్నికల అనంతరం జరిగిన దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైకాపా నేతల అరాచకాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది వారు చెప్పారు.

పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో













# ఓటు హక్కు వినియోగించుకున్న సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

గుంటూరు, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా టంగుటూరి మండలం కారుమంచి గ్రామంలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తన ఓటు హక్కును వియోగించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో చేదురుమదురు సంఘటనలు మినహా ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు.

నేటి ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్లో దాదాపు 20 వేల కోట్ల రూపాయలు ప్రధాన రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వ్యయం చేసి ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చినారన్నారు. అభివృద్ధి, సుస్థిరత, విద్వేషరహిత రాజకీయాలకు అనుకూలంగా ఓటర్లు స్పందించారన్నారు. ఆంధ్రప్రదేశ్లో 2019లో 79.7 శాతం ఓటింగ్ జరగగా నేడు 82 శాతం కి ఓటింగ్ పెరిగే అవకాశం ఉందని, పట్టణ ఓటింగ్ శాతం గతం కన్నా పెరుగుతుందన్నారు. నిరుద్యోగిత, పేదరికం, అసమానతలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఓటర్ల స్పందన ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఓటింగ్ శాతం పెరగడానికి, ప్రధానంగా పట్టణ ఓటింగ్ శాతం పెరగటానికి, ఓటర్లను చైతన్యవంతులు చేయడానికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ బృందం చేసిన కృషి అభినందనీయమన్నారు.

అధికార యంత్రాంగం చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్లి సత్వర నివారణ చర్యలు చేపట్టడానికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కృషి చేసిందన్నారు.

# ఓటమి భయంతో నలిగిపోతున్న గోపిరెడ్డి: అరవింద్‌బాబు






నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబు తెలిపారు. టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ పూర్తవడం పై సంతోషం వ్యక్తం చేశారు.పార్టీ కార్యాలయానికి చేరుకున్న కార్యకర్తలు, నాయకులతో సరదాగా గడిపారు. నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయబోతున్నామని చెప్పారు. నియోజకవర్గంలో నియంతృత్వ పోకడలకు పోతున్న గోపిరెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.నరసరావుపేటలో నియంతృత్వానికి పాతరేసి ప్రజాస్వామ్య పాలన సాధించుకునేందుకు పాటుపడిన ప్రతి ఓటరు దేవుడికీ పాదాభివందనం అన్నారు.అదే సమయంలో పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించిన ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బందికి, మీడియా ప్రతినిధులకి ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్ల అరాచకానికి ఈ రోజుతో కాలం పూర్తైందని సంతోషం వ్యక్తం చేశారు.దశాబ్ద కాలంగా గోపిరెడ్డి కబంధ హస్తాల్లో నలిగిపోయిన నియోజక వర్గాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తితో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలో గందరగోళం సృష్టించి పోలింగ్ బూత్‌లను హైజాక్ చేయాలని గోపిరెడ్డి ముఠా ప్రయత్నించినప్పటికీ, ప్రజలు తిరుగుబాటు చేయడంతో వారంతా తోకముడిచారని ఎద్దేవా చేశారు.జూన్ 4 నుండి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్య పరిష్కారానికి అడుగులు వేస్తానని పేర్కొన్నారు.అదే సమయంలో గోపిరెడ్డి,వారి ముఠా ఆక్రమించుకున్న పేదల భూముల్ని కాపాడేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పెత్తందారుల పాలనకు చరమగీతం పాడి...ప్రజాస్వామ్య పాలన వైపు అడుగులు వేసేలా తోడ్పాటు అందించిన పేట ప్రజలందరికీ పాదాభివందనమని డా??చదలవాడ పేర్కొన్నారు.

నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు తెలిపారు.నియోజకవర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ పూర్తవడంపై సంతోషం వ్యక్తం చేశారు.పార్టీ కార్యాలయానికి చేరుకున్న కార్యకర్తలు,నాయకులతో సరదాగా గడిపారు.నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయబోతున్నామని కాలర్ ఎగరేసి చెప్పారు. నియోజకవర్గంలో నియంతృత్వ పోకడలకు పోతున్న గోపిరెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.నరసరావుపేటలో నియంతృత్వానికి పాతరేసి ప్రజాస్వామ్య పాలన సాధించుకునేందుకు పాటుపడిన ప్రతి ఓటరు దేవుడికీ పాదాభివందనం అన్నారు.అదే సమయంలో పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించిన ఉద్యోగులు,పోలింగ్ సిబ్బంది,పోలీసు సిబ్బందికి, మీడియా ప్రతినిధులకి ధన్యవాదాలు తెలిపారు.ఇన్నేళ్ల అరాచకానికి ఈ రోజుతో కాలం పూర్తైందని సంతోషం వ్యక్తం చేశారు.దశాబ్ద కాలంగా గోపిరెడ్డి కబంధ హస్తాల్లో నలిగిపోయిన నియోజకవర్గాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తితో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలో గందరగోళం సృష్టించి పోలింగ్ బూత్‌లను హైజాక్ చేయాలని గోపిరెడ్డి ముఠా ప్రయత్నించినప్పటికీ,ప్రజలు తిరుగుబాటు చేయడంతో వారంతా తోకముడిచారని ఎద్దేవా చేశారు.జూన్ 4నుండి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్య పరిష్కారానికి అడుగులు వేస్తానని పేర్కొన్నారు.అదే సమయంలో గోపిరెడ్డి,వారి ముఠా ఆక్రమించుకున్న పేదల భూముల్ని కాపాడేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పెత్తందారుల పాలనకు చరమగీతం పాడి...ప్రజాస్వామ్య పాలన వైపు అడుగులు వేసేలా తోడ్పాటు అందించిన పేట ప్రజలందరికీ పాదాభివందనం అని చదలవాడ పేర్కొన్నారు.

నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు తెలిపారు.నియోజకవర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ పూర్తవడంపై సంతోషం వ్యక్తం చేశారు.పార్టీ కార్యాలయానికి చేరుకున్న కార్యకర్తలు,నాయకులతో సరదాగా గడిపారు.నరసరావుపేట గడ్డపై తెలుగుదేశంపార్టీ జెండా ఎగరేయబోతున్నామని కాలర్ ఎగరేసి చెప్పారు. నియోజకవర్గంలో నియంతృత్వ పోకడలకు పోతున్న గోపిరెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.నరసరావుపేటలో నియంతృత్వానికి పాతరేసి ప్రజాస్వామ్య పాలన సాధించుకునేందుకు పాటుపడిన ప్రతి ఓటరు దేవుడికీ పాదాభివందనం అన్నారు.అదే సమయంలో పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించిన ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది,పోలీసు సిబ్బందికి, మీడియా ప్రతినిధులకి ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్ల అరాచకానికి ఈరోజుతో కాలం పూర్తైందని సంతోషం వ్యక్తం చేశారు.దశాబ్ద కాలంగా గోపిరెడ్డి కబంధ హస్తాల్లో నలిగిపోయిన నియోజక వర్గాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తితో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలో గందరగోళం సృష్టించి పోలింగ్ బూత్‌లను హైజాక్ చేయాలని గోపిరెడ్డి ముఠా ప్రయత్నించినప్పటికీ,ప్రజలు తిరుగుబాటు చేయడంతో వారంతా తోకముడిచారని ఎద్దేవా చేశారు. జూన్ 4 నుండి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్య పరిష్కారానికి అడుగులు వేస్తానని పేర్కొన్నారు. అదే సమయంలో గోపిరెడ్డి,వారి ముఠా ఆక్రమించుకున్న పేదల భూముల్ని కాపాడేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పెత్తందారుల పాలనకు చరమగీతం పాడి...ప్రజాస్వామ్య పాలన వైపు అడుగులు వేసేలా తోడ్పాటు అందించిన పేట ప్రజలందరికీ పాదాభివందనం అని చదలవాడ పేర్కొన్నారు.

నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అర వింద బాబు తెలిపారు.నియోజకవర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ పూర్తవడం పై సంతోషం వ్యక్తం చేశారు.పార్టీ కార్యాలయానికి చేరుకున్న కార్యకర్తలు,నాయకులతో సరదాగా గడిపారు.నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయబోతున్నామని కాలర్ ఎగరేసి చెప్పారు. నియోజకవర్గంలో నియంతృత్వ పోకడలకు పోతున్న గోపిరెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. నరసరావుపేటలో నియంతృత్వానికి పాతరేసి ప్రజాస్వామ్య పాలన సాధించుకునేందుకు పాటుపడిన ప్రతి ఓటరు దేవుడికీ పాదాభివందనం అన్నారు.అదే సమయంలో పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించిన ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బందికి, మీడియా ప్రతినిధులకి ధన్యవాదాలు తెలిపారు.ఇన్నేళ్ల అరాచకానికి ఈ రోజుతో కాలం పూర్తైందని సంతోషం వ్యక్తం చేశారు.దశాబ్ద కాలంగా గోపిరెడ్డి కబంధ హస్తాల్లో నలిగిపోయిన నియోజకవర్గాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తితో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలో గందరగోళం సృష్టించి పోలింగ్ బూత్‌లను హైజాక్ చేయాలని గోపిరెడ్డి ముఠా ప్రయత్నించినప్పటికీ,ప్రజలు తిరుగుబాటు చేయడంతో వారంతా తోకముడిచారని ఎద్దేవా చేశారు.జూన్ 4నుండి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్య పరిష్కారానికి అడుగులు వేస్తానని పేర్కొన్నారు.అదే సమయంలో గోపిరెడ్డి,వారి ముఠా ఆక్రమించుకున్న పేదల భూముల్ని కాపాడేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.పెత్తందారుల పాలనకు చరమగీతం పాడి...ప్రజాస్వామ్య పాలన వైపు అడుగులు వేసేలా తోడ్పాటు అందించిన పేట ప్రజలందరికీ పాదాభివందనం అని చదలవాడ పేర్కొన్నారు.

గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు తెలిపారు.నియోజకవర్గంలో ప్రశాంతంగా ఓటింగ్ పూర్తవడంపై సంతోషం వ్యక్తం చేశారు.పార్టీ కార్యాలయానికి చేరుకున్న కార్యకర్తలు,నాయకులతో సరదాగా గడిపారు.నరసరావుపేట గడ్డ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయబోతున్నామని కాలర్ ఎగరేసి చెప్పారు. నియోజకవర్గంలో నియంతృత్వ పోకడలకు పోతున్న గోపిరెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. నరసరావుపేటలో నియంతృత్వానికి పాతరేసి ప్రజాస్వామ్య పాలన సాధించుకునేందుకు పాటుపడిన ప్రతి ఓటరు దేవుడికీ పాదాభివందనం అన్నారు.

అదే సమయం లో పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించిన ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బందికి, మీడియా ప్రతినిధులకి ధన్యవాదాలు తెలిపారు.ఇన్నేళ్ల అరాచకానికి ఈ రోజుతో కాలం పూర్తైందని సంతోషం వ్యక్తం చేశారు.దశాబ్ద కాలంగా గోపిరెడ్డి కబంధ హస్తాల్లో నలిగిపోయిన నియోజకవర్గాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తితో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలో గందరగోళం సృష్టించి పోలింగ్ బూత్‌లను హైజాక్ చేయాలని గోపిరెడ్డి ముఠా ప్రయత్నించినప్పటికీ,ప్రజలు తిరుగుబాటు చేయడంతో వారంతా తోకముడిచారని ఎద్దేవా చేశారు.జూన్ 4నుండి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్య పరిష్కారానికి అడుగులు వేస్తానని పేర్కొన్నారు.అదే సమయంలో గోపిరెడ్డి,వారి ముఠా ఆక్రమించుకున్న పేదల భూముల్ని కాపాడేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పెత్తందారుల పాలనకు చరమగీతం పాడి...ప్రజాస్వామ్య పాలన వైపు అడుగులు వేసేలా తోడ్పాటు అందించిన పేట ప్రజలందరికీ పాదాభివందనం అని చదలవాడ పేర్కొన్నారు.

# ఖాకీలపై కన్నెర్ర చేసిన గోపిరెడ్డి



నరసరావుపేట మేజర్ న్యూస్ సోమవారం నాడు జరిగిన ఎన్నికల్లో పోలీసుల వైఖరి ఏమాత్రం సరిగా లేదని ఏక చక్ర ఆధిపత్యంల టిడిపి వైపు ముగ్గు చూపారని పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గోపిరెడ్డి అన్నారు. వైసిపి ఓటర్లు ఎక్కువగా ఉన్నచోట పోలీసుల భారీగా మొహగరించి ఉన్నారని అధికారులు సైతం మాచర్ల వర్గంలోనే ఉన్నారని గ్రామానికి ఒక డిఎస్పీని. నియమించారని అన్నారు. సుమారు వందల మంది గుర్తుతెలియని వ్యక్తులు హాస్పటల్ పై దాడి చేశారని అన్నారు. హాస్పటల్లో ఉన్న పేషంట్లకి ఆస్పటల్ పైనే ఉన్న తన కుటుంబానికి భద్రత కోసం కొంతమందిని పిలిపించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్నామన్నారు. అసెంబ్లీ ఏడు స్థానాలలో పార్లమెంటు గెలుపు ఖాయమని మాట్లాడారు. అభ్యర్థిని గృహనిర్బంధం చేయటం తాము ఎక్కడ వినలేదని ఏజెంట్ల పై దాడి చేసిన పోలీసుల స్పందించలేదని మాట్లాడారు. జిల్లా అధికారులు సైతం ఫోన్ చేసిన ఫలితం శూన్యమేనని డివిజన్ అధికారులకు ఫోన్ చేసిన ఫలితం లేదన్నారు. చంద్రబాబు ఈ ఎలక్షన్ కోసమే బిజెపితో పొత్తు పెట్టుకున్నారని అధికారులను, పోలీస్ వ్యవస్థను ఎలా వాడుకోవాలో తెలిసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గ మాదల గ్రామంలో మహిళా ఏజెంట్ల పై దాడి చేసి అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై ఇంతవరకు చర్య తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. పల్నాడు అంటే పౌరుషాలకు పురిటి గడ్డ అని విన్నాను మహిళలపై దాడి చేయటం పలనాటి పౌరుష లక్షణాలు కాదనుకుంటున్నాను.

# దాడుల్లో గాయపడ్డ వారిని పరామర్శించిన కన్నా



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: సోమవారం పోలింగ్ కేంద్రాల్లో జరిగిన దాడుల్లో నకరికల్లు, ముప్పాళ్ల మండలం పలు గ్రామాల్లో తీవ్రంగా గాయపడ్డ తెలుగు దేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు నరసరావుపేటలోని పలు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు మంగళవారం మాజీ మంత్రి కూటమి అసెంబ్లీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఓటమి భయంతోనే వైసిపి నాయకులు అరాచకాలు సృష్టించారని పోలీసులు భద్రత కల్పించడంలో విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యం కాపాడాలని, ప్రజలకు భద్రత కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.